ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 31.08.2026 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. కిర్గిస్తాన్ రాజధాని bishkek లో పర్యటిస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు షాంఘై సహకార సంస్థ సభ్య దేశాల అధినేతలతో సమావేశాలు జరుపుతారు.

2. 2026-27 ఆర్థిక సంవత్సరంలో మన దేశంలో ఆర్థిక పెరుగుదల వేగం కొనసాగి, 7 శాతం వృద్ధి రేటు నమోదు కావచ్చని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామ చెప్పారు.

3. నేపాల్ లో సంభవించిన ఆకస్మిక వరదల వల్ల జల విద్యుత్ ప్రాజెక్టుల టన్నెళ్లలో చిక్కుకున్న వందలాది మందిని రక్షించేందుకు సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.

4. US Open టెన్నిస్ టోర్నమెంట్ లో అర్జెంటీనా ప్రత్యర్థి చేతిలో అనూహ్యంగా ఓడిపోయి Novak Djokovic మొదటి రౌండ్లోనే నిష్క్రమించారు.

---------------------------

**PM BISHKEK VISIT**

కిర్గిజ్‌స్థాన్‌లో రెండు రోజుల పర్యటనలో భాగంగా మొదటి రోజు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బిష్కేక్‌లోని 'ఫ్రెండ్స్ ఆఫ్ ఇండియా' ప్రతినిధులతో ఈరోజు సమావేశమయ్యారు. యోగా, మానస్ అకాడమీతో సహ వివిధ రంగాలలో భారతదేశంతో కలిసి పనిచేస్తున్న నాలుగు ప్రతినిధి బృందాలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నాయి. దీని తర్వాత, బిష్కేక్‌లోని మహాత్మా గాంధీ మెమోరియల్ పార్క్‌లో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి ప్రధాని మోదీ పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు. అలాగే ఈరోజు షాంఘై సహకార సంస్థ (SCO) సభ్య దేశాల

నాయకులతో ప్రధాని ద్వైపాక్షిక సమావేశాలు నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా రష్యా, ఇరాన్, కిర్గిజ్‌స్థాన్ అర్మేనియా దేశాధినేతలతో ఆయన భేటీ కానున్నారు. కిర్గిజ్ పర్యటనలో రేపు మోదీ 26వ ఎస్సీఓ (SCO) శిఖరాగ్ర సన్నాహక సమావేశంలో ప్రస和 చేయనున్నారు.
ప్రధానమంత్రి నిన్న కిర్గిజ్ రాజధాని బిష్కేక్‌కు చేరుకున్నారు. కిర్గిజ్‌స్థాన్‌లో ఈవేళ, రేపు జరగనున్న 26వ షాంఘై సహకార సంస్థ (SCO) శిఖరాగ్ర సన్నాహక సమావేశాల్లో ప్రధానమంత్రి పాల్గొననున్నారు. రేపు జరగనున్న ప్రభుత్వాధినేతల సదస్సుకు ఆయన హాజరవుతారు. విమానాశ్రయంలో ఆయనకు కేబినెట్ మంత్రుల మండలి చైర్మన్ కసమాలియెవ్ అడిల్బెక్ అలేషోవిచ్ ఘన స్వాగతం పలికారు. అధ్యక్షుడు సదిర్ జపరోవ్ ఆహ్వానం మేరకు 26వ ఎస్సీఓ (SCO) శిఖరాగ్ర సన్నాహక సమావేశం కోసం మోదీ కిర్గిజ్‌స్థాన్‌లో పర్యటిస్తున్నారు. ఈ సదస్సు సందర్భంగా పలువురు ఎస్సీఓ నేతలను కూడా ఆయన కలవనున్నారు. రేపు జరగనున్న అధినేతల సెషన్‌లో 'బిష్కేక్ డిక్లరేషన్'  ఇతర శిఖరాగ్ర పత్రాలు ఖరారయ్యే అవకాశం ఉంది.

**NSD**

---------------------------

**PM UZBEKISTAN-OUTCOME**

**అంతకు ముందు** ఉజ్బెకిస్తాన్ రాజధాని తాష్కెంట్‌లో పర్యటించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఆ దేశ అధ్యక్షుడు షవ్కత్ మిర్జియోయేవ్‌తో చర్చల అనంతరం నిన్న విజయవంతంగా తన రెండు రోజుల అధికారిక పర్యటనను ముగించారు. ఇరు దేశాల నాయకులు భారత్-ఉజ్బెకిస్తాన్ సంబంధాలను 'సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం' స్థాయికి పెంచేందుకు అంగీకరించారు. ఈ పర్యటనలో 11 ఒప్పందాలపై సంతకాలు చేయడంతోనే క్రిటికల్ మినరల్స్, యురేనియం, వాణిజ్యం, రక్షణ, డిజిటల్ చెల్లింపులు, విద్య, హిందీ, సంస్కృతం. క్రీడలు, వారసత్వ పరిరక్షణ మొదలైన  అన్ని రంగాలలో భాగస్వామ్యం మరింత విస్తృతమైంది.

**NSD**

---------------------------

**INDIA-7 PER CENT GROWTH IN FY27**

అమెరికా పర్యటనలో ఉన్న కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చికాగోలో ప్రవాస భారతీయులనుద్దేశించి మాట్లాడారు. కోవిడ్-19 మహమ్మారి తర్వాత నమోదవుతున్న ఆర్థిక వృద్ధి ఊపును కొనసాగిస్తూ, భారత్ 2026-27 ఆర్థిక సంవత్సరంలో 7 శాతం లేదా అంతకంటే ఎక్కువ ఆర్థిక వృద్ధి రేటును సాధించే అవకాశం ఉందని చెప్పారు. అమెరికా-ఇరాన్ సంఘర్షణ హార్ముజ్ జలసంధి మూసివేత కారణంగా భౌగోళిక రాజకీయ అనిశ్చితులు, సప్లయ్ చైన్ ల అంతరాయాలు ఏర్పడినప్పటికీ భారత్ తన వృద్ధి జోరును కొనసాగించగలదని ఆమె తెలిపారు. మధ్యప్రాచ్య సంక్షోభం కారణంగా హార్ముజ్ జలసంధిలో ఏర్పడిన అంతరాయం ప్రారంభంలో ముడి చమురు, పెట్రోలియం ఉత్పత్తులు ఎరువుల వంటి కీలక వస్తువుల సరఫరాపై ప్రభావం చూపినప్పటికీ, దేశం ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా సరఫరాను విజయవంతంగా నిర్వహించిందని ఆమె పేర్కొన్నారు.

**NSD**

---------------------------

**NEPAL FLOOD**

నేపాల్ లో సంభవించిన ఆకస్మిక వరదల వల్ల జల విద్యుత్ ప్రాజెక్టుల టన్నెళ్లలో చిక్కుకున్న వందలాది మందిని రక్షించేందుకు సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. త్రిశూలి-3A ప్రాజెక్టు వద్ద భారత్, చైనాకు చెందిన నిపుణులతో కలిసి సహాయక బృందాలు, టన్నెల్ లోపల ఉన్నవారితో సంబంధం నెలకొల్పేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయి. ఇంకా ప్రాజెక్టులో పనిచేస్తున్న సుమారు 2,500 మంది ఉద్యోగుల ఆచూకీ దొరకాల్సి ఉంది. నేపాల్ అంతటా, వరదల వల్ల ఇప్పటివరకు 794 మంది ప్రాణాలు కోల్పోగా, 2,500 మందికి పైగా గల్లంతయ్యారు. టిబెట్‌లోనూ 16 మంది మరణించారు, 546 మంది గల్లంతైనట్లు అధికారులు తెలిపారు. గండకి ప్రావిన్స్‌లోని త్రిశూలి నది ఉధృతికి ఘ్యాల్‌చౌక్ - చరౌడిని కలిపే వంతెన కొట్టుకుపోయింది. ఉదయం 11 గంటల 30 నిమిషాల సమయంలో వచ్చిన ఈ వరద కారణంగా పృథ్వీ రహదారికి రాకపోకలు నిలిచిపోయాయి. మరోపక్క నేపాల్‌లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా బీహార్‌లోని గండక్, కోసి నదుల్లో నీటిమట్టం పెరుగుతోంది. ప్రవాహాన్ని

క్రమబద్ధీకరించేందుకు వాల్మీకినగర్ బ్యారేజీకి చెందిన 36 గేట్లు, కోసి బ్యారేజీకి చెందిన 20 గేట్లను ఎత్తివేశారు. అయితే గత 24 గంటల్లో రెండు నదుల వద్ద ప్రవాహం కొంత తగ్గుముఖం పట్టింది. సోషల్ మీడియాలో వస్తున్న తప్పు దోవ పట్టించే వార్తల నేపథ్యంలో సుపౌల్ జిల్లా యంత్రాంగం స్పందిస్తూ, కోసి నది నీటిమట్టం సాధారణ స్థితిలోనే ఉందనీ, బ్యారేజీ పూర్తి సురక్షితంగా ఉందని స్పష్టం చేసింది. అయితే ప్రవాహం మరింత పెరిగే అవకాశం ఉండటంతో పశ్చిమ చంపారన్, తూర్పు చంపారన్, సారాన్ తో పాటు గోపాల్‌గంజ్ జిల్లాల అధికారులను అప్రమత్తం చేశారు.

**NSD**

---------------------------

**PRANAB MUKHERJEE**

భారతరత్న, మాజీ రాష్ట్రపతి డాక్టర్ ప్రణబ్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఆయనకు నివాళులు అర్పించారు. గొప్ప పరిపాలనాదక్షుడిగా, రాజ్యాంగ విలువలకు కట్టుబడిన నేతగా ప్రణబ్ ముఖర్జీ సేవలందించారని, ఆయన జీవితం నూతన నాయకులకు ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని సామాజిక మాధ్యమ వేదికగా తెలియజేశారు.

**NSD**

---------------------------

**INS NIPUN COMMISSIONED**

ముంబైలోని నావల్ డాక్‌యార్డ్‌లో ఈరోజు జరిగిన కార్యక్రమంలో భారత నావికాదళం 'నిస్తార్' తరగతికి చెందిన రెండవ డైవింగ్ సపోర్ట్ వెసెల్ (DSV) అయిన 'ఐఎన్ఎస్ నిపుణ్' (INS Nipun)ను నౌకాదళంలోకి ప్రవేశపెట్టింది. ఈ కమిషనింగ్ వేడుకలో నావికాదళ చీఫ్ అడ్మిరల్ కృష్ణ స్వామినాథన్ మాట్లాడుతూ.. వ్యూహాత్మక మార్పులు చోటుచేసుకుంటున్న ప్రస్తుత తరుణంలో సముద్రంలో మల్టీ-డొమైన్ డీప్-వాటర్ ఆపరేషన్లకు అవసరమైన ప్రత్యేక సామర్థ్యాలను పెంపొందించడంలో 'నిపుణ్' నౌకాదళానికి ఒక శక్తివంతమైన అదనపు బలమని పేర్కొన్నారు. డైవింగ్ సపోర్ట్  సబ్‌మెరైన్ రెస్క్యూ నౌకగా నీటి అడుగున చేపట్టే క్లిష్టమైన ఆపరేషన్ల కోసం పశ్చిమ నావల్ కమాండ్ సామర్థ్యాలను 'నిపుణ్' విశేషంగా

ఇనుమడింపజేస్తుందని ఆయన తెలిపారు. విశాఖపట్నంలోని హిందుస్థాన్ షిప్‌యార్డ్‌లిమిటెడ్ (HSL) స్వదేశీ పరిజ్ఞానంతో దీనిని డిజైన్ చేసి నిర్మించింది. విస్తృత శ్రేణి డైవింగ్ నీటి అడుగున జరిగే ఆపరేషన్లకు మద్దతుగా ఈ నౌకను ప్రత్యేకంగా రూపొందించారు. సముద్రంలో అత్యంత క్లిష్టమైన పరిస్థితులలో పనిచేసే డైవర్లకు నిరంతరం అండగా నిలిచేలా ఈ నౌక ఆధునిక డైవింగ్ సిస్టమ్స్, నీటి అడుగున జోక్యం చేసుకునే సామర్థ్యాలతో రూపుదిద్దుకుంది. నావిగేషన్, ప్లాట్‌ఫారమ్ మేనేజ్‌మెంట్, కచ్చితమైన స్టేషన్-కీపింగ్ కోసం నౌకలో అత్యాధునిక వ్యవస్థలను పొందుపరిచారు. వీటికి తోడు డైవింగ్, నీటి అడుగున రక్షణ చర్యలు, వైద్య సహాయం కోసం ప్రత్యేకమైన వసతులు కూడా ఇందులో కల్పించారు.

**NSD**

---------------------------

**MAHAKAL PROCESSION TODAY**

పవిత్ర శ్రావణ-భాద్రపద మాసాల సందర్భంగా ఉజ్జయినిలో నేడు భగవాన్ మహాకాల్ ఐదవ అంబారీ (సావరణి) ఊరేగింపు జరగనుంది. బాబా మహాకాల్ నగరంలో పర్యటించి తన భక్తులను అనుగ్రహించనున్నారు. ఈ సందర్భంగా భక్తులు ఆయనను ఐదు వేర్వేరు రూపాల్లో దర్శించుకోనున్నారు. ఈసారి ఈ ఊరేగింపునకు '84 మహాదేవ్‌లు' ప్రధాన థీమ్‌గా నిలిచింది. ఉజ్జయినిలోని ప్రాచీన 84 మహాదేవ్‌లకు సంబంధించిన అద్భుతమైన శకటాలు (ట్యాబ్లోలు) భక్తులను విశేషంగా ఆకట్టుకోనున్నాయి. సాయంత్రం 4 గంటలకు పూజా కార్యక్రమాల అనంతరం ఈ ఊరేగింపు ఆలయం నుండి బయలుదేరుతుంది. మహాకాల్ ఘాటి, గుద్రి, బక్షి బజార్, కహార్వాడి మీదుగా రామ్ ఘాట్ చేరుకుంటుంది. అక్కడ క్షిప్రా నది నీటితో భగవాన్ మహాకాల్‌కు అభిషేకం నిర్వహిస్తారు. ఆ తర్వాత ఈ ఊరేగింపు కార్తీక్ చౌక్, ధాబా రోడ్, ఛత్రి చౌక్, గోపాల్ మందిర్, పత్నీ బజార్ మీదుగా సాగుతుంది. రాత్రి 8 గంటల ప్రాంతంలో తిరిగి మహాకాళేశ్వర ఆలయానికి చేరుకుంటుంది.

**NSD**

---------------------------

**WB ACCIDENT**

పశ్చిమ బెంగాల్‌లోని, డార్జిలింగ్ సమీపంలో ఉన్న , తక్వార్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో, ఇద్దరు వ్యక్తులు మరణించారు. అలీపుర్‌ద్వార్ నుండి డార్జిలింగ్ సందర్శనకు వచ్చిన ఇద్దరు యువకులు బైక్‌పై వెళ్తుండగా అటునుంచి నడుచుకుంటూ వెళ్తున్న స్థానిక వ్యక్తిని ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో బైక్ వెనుక కూర్చున్న వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందగా, తీవ్రంగా గాయపడిన స్థానికుడు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు.

**NSD**

**--------------------------**

**TENNIS: US OPEN 2026**

US Open టెన్నిస్ టోర్నమెంట్ లో అర్జెంటీనా ప్రత్యర్థి చేతిలో అనూహ్యంగా ఓడిపోయి Novak Djokovic మొదటి రౌండ్లోనే నిష్క్రమించారు. న్యూయార్క్‌లోని ఆర్థర్ యాష్ స్టేడియంలో జరిగిన మ్యాచ్ లో తన 25వ గ్రాండ్‌స్లామ్ టైటిల్ సాధించే ప్రయత్నంలో భాగంగా ఆడిన తొలి మ్యాచ్‌లోనే నోవాక్ జకోవిచ్ అర్జెంటీనాకు చెందిన Mariano Navone చేతిలో అనూహ్య ఓటమిని చవిచూశారు. ఉత్కంఠభరితంగా సాగిన ఈ మ్యాచ్‌లో అర్జెంటీనా ఆటగాడు 7-6(5) 5-7 4-6 6-2 6-1 తేడాతో జకోవిచ్‌పై విజయం సాధించాడు. గ్రాండ్‌స్లామ్ చరిత్రలోనే అత్యంత సంచాలనాత్మకమైన తొలిరౌండ్ మ్యాచ్‌లలో ఇదొకటిగా నిలిచిందని క్రీడా విశ్లేషకులు అంటున్నారు.

**NSD**

**--------------------------**

**DAY WOMEN'S CRICKET**

మహిళల క్రికెట్‌లో, దుబాయ్‌లో ఈరోజు జరగనున్న మహిళల టీ20 ఆసియా కప్ గ్రూప్-బి మ్యాచ్‌లో బంగ్లాదేశ్, ఇండోనేసియాతో తలపడనుంది. ఈ మ్యాచ్ భారత కాలమానం ప్రకారం రాత్రి 8:00 గంటలకు ప్రారంభం కానుంది.

**NSD**

**--------------------------**

**PM BISHKEK VISIT:** Prime Minister Narendra Modi today interacted with the 'Friends of India' in Bishkek on the first day of his two-day visit to Kyrgyzstan. Four delegations working with India in various fields, including Yoga and Manas Academy, were present on the occasion. After this, Prime Minister Modi paid floral tributes to Mahatma Gandhi at his statue situated at the Mahatma Gandhi Memorial Park in Bishkek. The Prime Minister will also hold bilateral meetings today with leaders of the Shanghai Cooperation Organisation (SCO) member states. These include meetings with the Heads of State of Russia, Iran, Kyrgyzstan and Armenia. Tomorrow, on the second and final day of his visit to Kyrgyzstan, PM Modi will address the 26th Summit of the Shanghai Cooperation Organisation.

**INS NIPUN COMMISSIONED:** The Indian Navy today commissioned INS Nipun, the second Diving Support Vessel (DSV) of the Nistar-class, at Naval Dockyard, Mumbai. Speaking at the commissioning ceremony, Chief of the Naval Staff, Admiral Krishna Swaminathan, said that amid a period of strategic churn, Nipun is going to be a powerful addition to the Navy's specialised underwater capabilities required for multi-domain deep-water operations at sea. He added that Nipun will significantly enhance the Western Naval Command's capabilities for complex underwater operations as a dedicated diving support and submarine rescue vessel. Indigenously designed and constructed by Hindustan Shipyard Limited (HSL), Visakhapatnam, Nipun is a purpose-built platform designed to support a wide spectrum of diving and underwater operations. The ship is equipped with modern diving systems and underwater intervention capabilities, enabling sustained support to divers operating in demanding conditions at sea. The ship incorporates modern systems for navigation, platform management and precise station-keeping, complemented by specialised facilities for diving, underwater intervention and medical support.

**MAHAKAL PROCESSION TODAY:** The fifth procession of Lord Mahakal will be held in Ujjain today. It is part of the processions held during the holy month of Sawan-Bhado. Baba Mahakal will tour the city and bless his devotees. Devotees will see him in five different forms. This time, the main theme of the procession is the 84 Mahadevs. Grand tableaus of the ancient

84 Mahadevs of Ujjain will be a major attraction for devotees. The procession will leave the temple at 4 PM after prayers. It will pass through Mahakal Ghati, Gudri, Bakshi Bazaar and Kaharwadi before reaching Ram Ghat. Here, Lord Mahakal will be bathed with water from the Shipra River. The procession will then pass through Kartik Chowk, Dhaba Road, Chhatri Chowk, Gopal Mandir and Patni Bazaar. It will return to the Mahakaleshwar Temple at around 8 PM.

**TENNIS: US OPEN 2026:** In US Open, Novak Djokovic's chase for his 25th major title ended in a shock first-round defeat to of Argentina at Arthur Ashe Stadium in New York. The Argentine won the game 7-6(5) 5-7 4-6 6-2 6-1. In one of the most drama-filled opening matches in Grand Slam history, Djokovic was brought down not just by a relentless opponent, but by an accumulation of physical ailments. The 39-year-old battled heat, illness and exhaustion before breaking down in tears as the Argentine pulled away in the deciding set**. <><><>**

**DAY WOMEN'S CRICKET:** In Women's Cricket, Bangladesh will take on Indonesia in the Group B match of Women's T20 Asia Cup in Dubai today . The match is scheduled to begin at 8:00 PM Indian Standard Time.

**PM – KYRGYZSTAN:** Prime Minister Narendra Modi arrived in Bishkek yesterday on a two-day visit to Kyrgyzstan. Mr Modi will attend 26th Shanghai Cooperation Organisation (SCO) Summit being held in Kyrgyzstan, today and tomorrow. Prime Minister Modi will attend heads-of-state session tomorrow. He was received at the airport by Kasymaliev Adylbek Aleshovich, chairman of the Cabinet of Ministers. A traditional Kyrgyz dance performance was also organised to welcome him. Mr Modi is visiting Kyrgyzstan at the invitation of President Sadyr Zhaparov for the 26th SCO Summit. PM Modi is also expected to meet several SCO leaders on the sidelines of the summit. In his departure statement on Saturday, Mr Modi said he is looking forward to advancing India’s vision for the region, based on “security, connectivity and opportunity". He also said India will work with SCO members towards a region free from “terrorism, separatism and extremism". Mr Modi will also attend the opening ceremony of the 6th

World Nomad Games. He said the visit will strengthen India's strategic partnerships in Central Asia, deepen its civilisational connect with the region and advance the shared pursuit of peace, stability and prosperity. The summit theme is "25 Years of the SCO: Together Towards Sustainable Peace, Development and Prosperity. The summit's priorities include counter-terrorism, regional stability and coordination on cross-border threats. The Bishkek Declaration and other summit texts are expected to be finalised during heads-of-state session tomorrow.

**PM UZBEKISTAN-OUTCOME:** Prime Minister Narendra Modi concluded a successful two-day State Visit to Tashkent, Uzbekistan, yesterday following talks with President Shavkat Mirziyoyev to deepen bilateral ties. Both leaders agreed to elevate India-Uzbekistan relations to a Comprehensive Strategic Partnership. The outcomes of the visit extend well beyond the signing of 11 agreements. From critical minerals and uranium to trade, defence, digital payments and education; from Hindi and Sanskrit to sports and heritage conservation, the two-day visit has given a broad and comprehensive framework to the India-Uzbekistan relationship. The elevation of ties to a Comprehensive Strategic Partnership, coupled with the five-billion-dollar trade target, long-term energy cooperation and greater engagement at the state and city levels, is expected to provide fresh momentum to India's engagement with Uzbekistan and the wider Central Asian region.

**INDIA-7 PER CENT GROWTH IN FY27:** Finance Minister Nirmala Sitharaman said that India is likely to sustain an economic growth rate of 7 per cent or more in the financial year 2026-27, continuing the momentum recorded in the years since the Covid-19 pandemic. Addressing the Indian diaspora in Chicago during her US visit, she said that India was likely to maintain its growth momentum despite geopolitical uncertainties and supply-chain disruptions following the US-Iran conflict and the closure of the Strait of Hormuz. She said that the disruption in the Strait of Hormuz due to the Middle East conflict initially affected supplies of key commodities such as crude, petroleum products and fertilisers to India, but the country managed to reroute supplies.